పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభం

సత్యనారాయణపురంలో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న అధికారులు

మాక్లూర్‌లో చెత్తను తొలగిస్తున్న జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 7 : జిల్లావ్యాప్తంగా పారిశుద్ధ్య వారోత్సవాలను బుధవారం చేపట్టారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సిబ్బంది పరిశుభ్రత పనులు చేపట్టగా.. అధికారులు పరిశీలించారు. ఈనెల 15వ తేదీ వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

రుద్రూర్ మండలంలోని రాయకూర్ క్యాంపులో ప్రత్యేకాధికారి, ఎంపీడీవో బాలగంగాధర్ పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మొక్కలకు నీరు పోశారు. వర్ని మండల కేంద్రంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీడీవో బషీరుద్దీన్ పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. డిచ్‌పల్లి మండలం నడిపల్లి పంచాయతీ పరిధిలో చేపట్టిన పనులను మండల ప్రత్యేకాధికారి రాజేందర్, ఎంపీడీవో గోపీబాబు, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. ధర్పల్లిలో చేపట్టిన పారిశుద్ధ్య పనుల్లో ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో రాజేశ్‌తో కలిసి పాల్గొని శ్రమదానం చేశారు. జక్రాన్‌పల్లి మండలంలోని కొలిప్యాక్‌లో ప్రత్యేకాధికారి, ఎంపీడీవో బ్రహ్మానందం, మండల పశు వైద్యాధికారిణి శిరీష పారిశుద్ధ్య కార్మికులతో వీధులను శుభ్రం చేయించారు. ఇందల్వాయి మండలంలోని గన్నారంలో గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో రాములునాయక్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

మోర్తాడ్ మండలకేంద్రంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ప్రారంభించారు. మాక్లూర్ బస్టాండ్ ఆవరణలో ఉన్న చెత్తను అధికారులతో కలిసి ఎత్తివేసి రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. డీపీవో జయసుధ, ఎంపీడీవో జైక్రాంతి, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి రాకేశ్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్‌లో రోడ్లు, డ్రైనేజీలను ఎంపీటీసీ జ్యోతి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో శుభ్రం చేశారు.

బోధన్ మండలంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను బోధన్ ఎంపీడీవో పర్భన్న, వైస్‌ఎంపీపీ కోట గంగారెడ్డి పాల్గొన్నారు.

రెంజల్ మండలంలో పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభమైనట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. వారం రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మాక్లూర్ మండలకేంద్రంతోపాటు గాండ్లపేట్‌లో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, దోన్‌పాల్, సుంకెట్ గ్రామాల్లో తహసీల్దార్ సత్యనారాయణ, వడ్యాట్, తిమ్మాపూర్ గ్రామాల్లో ఎంపీవో శ్రీధర్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. మోర్తాడ్ జీపీ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అనంతరం కార్యదర్శి రామకృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లతో సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు.

రసాయన పండ్లు విక్రయిస్తే చర్యలు తప్పవు

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ఫ్రూట్ మార్కెట్‌లో పండ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

కంఠేశ్వర్, ఫిబ్రవరి 7 : రసాయనాలతో కూడిన పండ్లు విక్రయిస్తే చర్యలు తప్పవని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి హెచ్చరించారు. నగరంలోని అర్సపల్లిలో ఉన్న ఫ్రూట్‌మార్కెట్‌ను ఆయన బుధవారం సందర్శించారు. ప్రజలకు నాణ్యమైన పండ్లను విక్రయించాలని, కాయలను పండ్లుగా మార్చేందుకు రసాయనాలు వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని పండ్ల దుకాణ యజమానులను హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, పీసీసీ ప్రధానకార్యదర్శి గడుగు గంగాధర్, నగేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నగర కమిటీ అధ్యక్షుడు కేశవేణు, కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి గంగారెడ్డి ఉన్నారు.

అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదు

వేల్పూర్, ఫిబ్రవరి 7: నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ప్రారంభించకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో నిలదీయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అభివృద్ధి పనుల కోసం మంజూరు చేసిన కోట్ల రూపాయల విలువైన పనులను అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. అభివృద్ధి పనులు తిరిగి మంజూరు చేయకపోతే పనులకు సంబంధించి కుల సంఘాలు, ఆయా గ్రామాల ఆలయాలకు సంబంధించి కమిటీ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్ల ఎదుట ధర్నా చేపడుతారని హెచ్చరించారు. ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పెద్దవాగు, కప్పలవాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి భూగర్భజలాలు పెంచి రైతులకు ప్రయోజనాలు చేకూర్చారని అన్నారు. కాళేశ్వరం రివర్స్ పంపింగ్ ద్వారా వరదకాలువను నింపి తూముల ద్వారా చెరువులు నింపి రైతులకు నీరు అందించారని గుర్తు చేశారు. 50 ఏండ్ల నుంచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం ఏం చేసిందని ప్రశ్నించారు. సమావేశంలో మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పిట్ల సత్యం, వేల్పూర్ గ్రామశాఖ అధ్యక్షుడు బబ్బురు ప్రతాప్‌రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు మొండి అశోక్, మండల కోఆప్షన్ సభ్యుడు అజీజ్‌బాయి, ఎస్సీ సెల్ నాయకులు తల్లా రాజన్న, కొండ్లెపు సుధాకర్, యువజన విభాగం నాయకులు మేతరి కార్తీక్, మహేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

నందిపేట్/మాక్లూర్, ఫిబ్రవరి7: ఆర్మూర్ పట్టణం పెర్కిట్‌లోని ఎంఆర్ గార్డెన్‌లో గురువారం నిర్వహించనున్న ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ నందిపేట్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, మాక్లూర్ మండల అధ్యక్షుడు బడుగు సత్యం బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. మండల ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సొసైటీ చైర్మన్లు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, వివిధ కార్యవర్గ సభ్యులు హాజరు కావాలని కోరారు.

దుబ్బలో 'గావ్ చలో అభియాన్'

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 7 : బీజేపీ తలపెట్టిన 'గావ్ చలో అభియాన్' కార్యక్రమాన్ని నగరంలోని దుబ్బలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని దుబ్బ హై స్కూల్‌ను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. స్కూల్‌లో బెంచీలు, ఫ్యాన్లు, టాయిలెట్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు తెలుపగా.. తన ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం దళిత బస్తీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు.

వైద్యులు దైవంతో సమానం

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 7 : వైద్యులు దైవంతో సమానమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. పీఎంపీ అసోసియేషన్‌కు సంబంధించిన క్యాలెండర్, డైరీలను ఎల్లమ్మగుట్టలో బుధవారం ఆవిష్కరించారు. అసోసియేషన్ భవన నిర్మాణానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు పూల్గం మోహన్, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, కోశాధికారి పోశాద్రి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న స్వామీజీలు

ముగిసిన సాధు సమ్మేళనం

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 7 : మండలకేంద్రంలోని ఎస్ఎల్‌జీ గార్డెన్స్‌లో మూడు రోజులుగా కొనసాగుతున్న శ్రీ వశిష్ట సంచార శత సత్సంగ మహోత్సవ సంబురాలు, సాధు సమ్మేళనం చతుర్థ మహాసభలు బుధవారం సాయంత్రం ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్వామీజీలు భక్తులకు అనుగ్రహ భాషనం చేశారు. అనంతరం స్వామీజీలతోపాటు కార్యక్రమానికి సహకరించిన వారిని నిర్వాహకులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

వైస్‌చైర్మన్‌కు ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 7 : డిచ్‌పల్లి విండో చైర్మన్ గజవాడ జైపాల్ తన పదవికి రాజీనామా చేయడంతో వైస్‌చైర్మన్ కుమ్మరి చిన్న గంగారాన్ని ఇన్‌చార్జి చైర్మన్‌గా నియమిస్తూ డీసీవో శ్రీనివాస్‌రావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్‌గా ఎన్నికలు నిర్వహించే వరకు వైస్‌చైర్మన్ ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నకిలీ గల్ఫ్ ఏజెంట్లతో అప్రమత్తంగా ఉండాలి

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 7 : విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారితో అప్రమతంగా ఉండాలని సీపీ కల్మేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లాలో గల్ఫ్‌ఏజెంట్లు, ట్రావెల్ సంస్థలు టూరిజం సర్వీసుల పేరుతో లైసెన్సులు, అనుమతులు లేకుండా వ్యాపారాలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. నకిలీ జాబ్ ఆఫర్ లెటర్లు చూపించి, మోసం చేస్తున్నారని తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు ఇల్లు, షాపులను అద్దెకు ఇచ్చే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. అలాంటి వివరాలను పోలీసులకు అందజేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రమాబాయి అంబేద్కర్‌కు నివాళి

బాల్కొండ/బోధన్ రూరల్, ఫిబ్రవరి 7: బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రమాబాయి అంబేద్కర్ జయంతి బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ చిన్నయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. బోధన్ మండలంలోని ఖండ్‌గామ్‌లో భీమ్ సైనిక్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతి నిర్వహించారు.

టీయూలో రిజిస్ట్రార్ దిష్టిబొమ్మ దహనం

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 7 : టీయూలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ యాదగిరి దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు సాగర్‌నాయక్, మహేశ్ మాట్లాడుతూ.. హాస్టల్‌లో ఆర్థిక అవతకవలపై చర్యలు తీసుకోకుండా, నామమాత్రపు కమిటీలు ఏర్పాటు చేసి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నందుకు దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. మెస్‌చార్జీల పేరిట విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు.

సైబర్‌మోసగాళ్ల వలలో ఆటోడ్రైవర్

- రూ. 15.77 లక్షలు మోసపోయిన వైనం
- 10 నెలలుగా 50 సార్లు డబ్బులు పంపిన డ్రైవర్

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 7 : ఆటోడ్రైవర్‌కు రూ.25 లక్షల లాటరీ వచ్చిందని అజ్ఞాతవ్యక్తి నుంచి ఫోన్ కాల్ రావడంతో వారి మాటలు నమ్మిన ఆయన ఏకంగా రూ. 15.77 లక్షలు మోసపోయాడు. 10 నెలలుగా సుమారు 50 సార్లు వివిధ రకాలుగా వారికి డబ్బులను పంపి, మోసపోయినట్లు గుర్తించాడు. ఫోర్త్ టౌన్ ఎస్సై సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని వినాయక్‌నగర్‌లోని సంఘమిత్ర అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే ఆటోడ్రైవర్ బుర్ల సాయిలు 91335 00150 వాట్సాప్‌నంబర్‌కు 4 ఏప్రిల్, 2023న 7021305796 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కేబీసీ కంపెనీ నుంచి మాట్లాడుతున్నామని, రూ.25 లక్షల లాటరీ వచ్చిందని సాయిలును నమ్మించారు. లాటరీ డబ్బులు పంపాలంటే రూ.5 వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. సాయిలు వారు చెప్పిన విధంగా 76672 95905 నంబర్‌కు ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపాడు. మళ్లీ ఇతర చార్జీల పేర్లు చెప్పి కాల్ చేయగా.. సాయిలు 10 నెలలుగా 50 సార్లు మొత్తం రూ.15 లక్షల 77 వేలు అజ్ఞాతవ్యక్తులకు వివిధ రూపాల్లో చెల్లించాడు. వారు ఇంకా డబ్బులు చెల్లించాలని అడగడంతో మోసాపోయానని తెలుసుకొని 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎడపల్లి మండల కేంద్రంలో అన్ని గ్రామాల తాజామాజీ సర్పంచులను జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఎంపీడీవో గోపాలకృష్ణ, తహసీల్దార్ మోతిసింగ్, సొసైటీ చైర్మన్లు పోల మల్కారెడ్డి, ఎస్సై చిక్రం తదితరులు పాల్గొన్నారు. – ఎడపల్లి, ఫిబ్రవరి 7

13న పెన్షన్ అదాలత్

కంఠేశ్వర్, ఫిబ్రవరి 7 : పెన్షనర్లు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13న పెన్షన్ అదాలత్ నిర్వహించనున్నట్లు పీఎఫ్ రీజినల్ కమిషనర్ -1 గణేశ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి 11.40 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఫిర్యాదుదారులు webex వెబ్‌సైట్‌లో మీటింగ్ నంబర్ 2641 169 8328, పాస్‌వర్డ్ enf1234 ఎంటర్ చేసి కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని పేర్కొన్నారు. ఫిర్యాదులను తెలుసుకొని పరిష్కరిస్తామని తెలిపారు.

పూలే విగ్రహ ఏర్పాటుకు మద్దతు కోరిన జాగృతి నాయకులు

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న భారత జాగృతి నాయకులు

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 7 : తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహ ఏర్పాటు కోసం భారత జాగృతి నాయకులు.. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయను బుధవారం కలిసి మద్దతు కోరారు. పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత చేస్తున్న డిమాండ్‌కు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతిరావు, రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీనారాయణ భరద్వాజ, నరాల సుధాకర్, పులి జైపాల్, సాయికృష్ణ, సుకుమార్, కొయ్యాడ శంకర్ పాల్గొన్నారు.

పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయాలి

కోటగిరి, ఫిబ్రవరి 7 : ఒకటి నుంచి 19 ఏండ్లలోపు పిల్లల్లో నులి పురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని పోతంగల్ పీహెచ్‌సీ విస్తీర్ణ అధికారి గోవర్ధన్ అన్నారు. మండల పరిషత్ సమావేశపు హాలులో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 12న నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు కల్పించినట్లు తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మణి, సుమలత, హెల్త్‌సూపర్‌వైజర్ జ్యోతి, ఎంఈవో నాగ్‌నాథ్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ మోసగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ క్రైం ఏసీపీ వేణుగోపాల్‌రెడ్డి

అవగాహన కల్పిస్తున్న సైబర్‌క్రైం ఏసీపీ వేణుగోపాల్‌రెడ్డి

వినాయక్‌నగర్/ నవీపేట, ఫిబ్రవరి 7 : సైబర్ మోసగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి మోసాలకు గురికావొద్దని సైబర్ క్రైం ఏసీపీ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. నగరంలోని జీజీ కళాశాలలో సైబర్‌క్రైం, యాంటీ ట్రాక్ కమిటీ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. మొబైళ్లలో గుర్తుతెలియని లింక్‌లను ఓపెన్ చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే పోలీసులు లేదా 1930,155260 హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ ముఖీద్ పాషా, త్రీ టౌన్ ఎస్సై ప్రవీణ్, సైబర్ క్రైం ఎస్సైలు పూర్ణేశ్వర్, ప్రవళిక, సిబ్బంది పాల్గొన్నారు. నవీపేట మండలం నారాయణపూర్‌లో సైబర్‌నేరాలపై ఎస్సై యాదగిరిగౌడ్ అవగాహన కల్పించారు.

సంక్షిప్తంగా..

■ కోటగిరి, ఫిబ్రవరి 7 : మండలకేంద్రంలోని మిర్జాపూర్ క్యాంప్ ప్రభుత్వ పాఠశాలను సీపీఐ నాయకులు సుధాకర్, దుబాస్ రాములు, ఓమయ్య, విఠల్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. పాఠశాల శిథిలావస్థకు చేరి, ప్రమాదకరంగా మారిందన్నారు. ఎంఈవో పాఠశాలను బాగుచేయించాలని కోరారు.

■ డిచ్‌పల్లి, ఫిబ్రవరి 7 : టీయూలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కలెక్టర్ కార్యాలయంలో ఏబీవీపీ నాయకులు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, మూడు హాస్టళ్లల్లో నిధులు లేకపోవడంతో అరకోరగా నడుస్తున్నాయని పేర్కొన్నారు.

■ డిచ్‌పల్లి, ఫిబ్రవరి 7 : టీయూ పరిధిలో ఎంఎడ్ 1, 2, 3వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్నాయి. ఐదో రోజు బుధవారం ఉదయం నిర్వహించిన పరీక్షకు 40 మంది అభ్యర్థులకు 39 మంది హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

■ ధర్పల్లి, ఫిబ్రవరి 7 : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కేంద్ర వ్యతిరేక విధానాలను మానుకోవాలని, తెలంగాణ బీడీ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు మోహన్ అన్నారు. దేశాయి, టెలిఫోన్ బీడీ కంపెనీలపై కేంద ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న సమ్మె గ్రామీణ బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

■ సిరికొండ, ఫిబ్రవరి 7 : మండలంలోని గ్రామాల్లో దోమల బెడదను అరికట్టాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేశ్ కోరారు. మండలంలోని రావుట్లలో సిరికొండ తహసీల్దార్, రావుట్ల గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి రవీందర్‌రావుకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు.

■ వర్ని, ఫిబ్రవరి 7 : వివిధ ప్రాంతాల్లో పట్టుబడిన బియ్యానికి ఈనెల 12వ ఉదయం 11 గంటలకు వర్ని తహసీల్ కార్యాలయం వద్ద బహిరంగ వేలం వేయనున్నట్లు తహసీల్దార్ నారాయణ తెలిపారు. సుమారు 797.70 క్వింటాళ్ల బియ్యానికి వేలం వేయనున్నామని, వేలంలో పాల్గొనేవారు రూ. 25 వేలు వర్ని తహసీల్దార్ పేరిట డీడీ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

■ వినాయక్‌నగర్, ఫిబ్రవరి 7 : నగరంలోని బీజేపీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సతీమణి రమాబాయి 126 జయంతిని ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు .రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ చందూర్, ఫిబ్రవరి 7 : మండలకేంద్రంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాకుబ్ ఆలీ, అన్సారీ, ప్రధానకార్యదర్శిగా మేడ్‌పల్లి సాయిలు ఎన్నికయ్యారు.

■ చందూర్, ఫిబ్రవరి 7 : మండలంలోని లక్ష్మాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన చింతం సంజీవ్ స్టీల్ గిన్నెలను బుధశారం అందజేశారు. రాగిజావా తాగడానికి గిన్నెలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

■ డిచ్‌పల్లి, ఫిబ్రవరి 7 : టీయూలో భారతరత్న, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కార్పూర్ ఠాగూర్ శతాబ్ది జయంతి ఉత్సవాలను భారత ఛత్రపతి, పూలే జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. బీహార్‌లో పేదల సంక్షేమం కోసం కార్పూర్ ఠాగూర్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు.

■ బాల్కొండ, ఫిబ్రవరి 7: బాల్కొండ పోలీస్‌స్టేషన్, ఆర్మూర్ రూరల్ సర్కిల్ ఆఫీస్‌ను ఆర్మూర్ ఏసీపీ జగదీశ్‌చందర్ బుధవారం తనిఖీ చేశారు. అధికారులు, ఎస్సైకి సూచనలు చేశారు. రికార్డులను పరిశీలించారు.

■ బోధన్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్నారు. కార్యాలయానికి వివిధ పనులకోసం వచ్చే ప్రజలకు ఈ మిషన్ ద్వారా ఓటు వేయిస్తూ, అవగాహన కల్పిస్తున్నారు.

■ భీమ్‌గల్, ఫిబ్రవరి 7: అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని పీడీఎస్‌యూ మండల కన్వీనర్ ఎం.నర్సింహ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో పిల్లల కిడ్నాప్ కేసులు పెరిగాయని, విద్యార్థులు పాఠశాలకు వచ్చే సమయం, ఇంటికి వెళ్తే సమయాల్లో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు.

■ భీమ్‌గల్, ఫిబ్రవరి 7: బీహార్ రాజధాని పాట్నాలో ఈనెల 10 నుంచి 15 వరకు నిర్వహించనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్యారం పోటీలకు భీమ్‌గల్‌కు చెందిన డి.రవీందర్‌గౌడ్ (ఏజీ ఆఫీస్, హైదరాబాద్), నూతికట్టు సతీశ్ (పంచాయతీరాజ్ ఎంపీవో) ఎంపికయ్యారు.

■ మోర్తాడ్, ఫిబ్రవరి7: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అనిల్‌రెడ్డి అన్నారు. మోర్తాడ్ కేజీబీవీలో బుధవారం విద్యార్థినులకు మోర్తాడ్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొబైల్ సేఫ్టీ, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, కొరియర్ స్కామ్, ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్‌పై అవగాహన కల్పించారు.

■ ఏర్గట్ల, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని భవిత సెంటర్ (ఐఈఆర్‌సీ) ఫిజియోథెరపీ శిబిరాన్ని బుధవారం ప్రారంభించినట్లు హెచ్ఎం కృష్ణచారి తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎంపీవో శివచరణ్, హెచ్ఎం బాలయ్య పాల్గొని మాట్లాడారు. ప్రతి బుధవారం ఈ శిబిరం కొనసాగుతుందని తెలిపారు.

■ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి7: పెండిగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్మూర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యలయం వద్ద డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు విలేకరులతో మాట్లాడారు.

■ రెంజల్, ఫిబ్రవరి 7: కందకుర్తి జూనియర్ పంచాయతీ కార్యదర్శి నవీన్‌ను డిప